క్లుప్తంగా

తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం



ఎమ్మెల్యేగా రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న సాకేత్ రెడ్డి

కావలి: కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన తనయుడు బాల సాకేత్ రెడ్డి కావలిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా తన తండ్రిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు.

నేడు మేకపాటి విజయ సంకల్ప యాత్ర

జలదంకి: మండలంలోని ఎల్ఆర్అగ్రహారం, చోడవరం, చినక్రాక తదితర పంచాయతీల్లో మంగళవారం ఉదయం 9 నుంచి ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి సోమవారం తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయాలని కోరారు.

ఉదయగిరి బరిలో 15 మంది అభ్యర్థులు

ఉదయగిరి: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎన్నికల బరిలో 15 మంది ఉన్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం రాజారమేష్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా స్వతంత్ర అభ్యర్థిని బిజ్జం కృష్ణప్రియ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు.

కావలి బరిలో 13 మంది

కావలి: కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బరిలో మొత్తం 13 మంది అభ్యర్థులు నిలిచారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (ఫ్యాన్), టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి (సైకిల్), స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ 'గాజు గ్లాస్', జైభారత్ పార్టీ అభ్యర్థి ముప్పసాని నరేంద్ర బ్యాటరీ (టార్చ్), రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి యెల్లు సాల్మన్ (ఉంగరం), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి సబ్బెళ్ల విజయభాస్కర్ రెడ్డి (టెలివిజన్), స్వతంత్ర అభ్యర్థి అనుమాలశెట్టి హరిప్రసాద్‌రావు (వజ్రం), స్వతంత్ర అభ్యర్థి గర్రె సురేష్ బాబు (బక్కెట్), స్వతంత్ర అభ్యర్థి దేవరపల్లి కృష్ణారెడ్డి (రోడ్ రోలర్), స్వతంత్ర అభ్యర్థి వాయిల తిరుపతి (మంచం), విడవలపాటి శ్రీనివాసులు సీసీటీవీ (కెమెరా) గుర్తులు కేటాయించారు.

పింఛన్ సొమ్ము బ్యాంక్ ఖాతాల్లో జమ



సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ జ్యోతి

అల్లూరు: మే నెల పింఛన్ పంపిణీపై సచివాలయ సిబ్బందితో ఎంపీడీఓ జ్యోతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి నేపథ్యంలో మండలంలోని 75 శాతం పింఛన్‌దారులకు వాళ్ల ఆధార్ లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లలో వారి పింఛన్ నగదు జమ చేయడం జరుగుతుందని, దివ్యాంగులకు, బెడ్‌రెస్ట్‌లోని వాళ్లకు, బ్యాంక్ అకౌంట్ లేని వారికి సచివాలయ సిబ్బంది వారి ఇంటి వద్దకే వెళ్లి నగదును పంపిణీ చేస్తారన్నారు.

మెట్టను సస్యశ్యామలం చేస్తా



రోడ్‌షోలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి
- జడదేవి నుంచి తిమ్మారెడ్డిపల్లె వరకు భారీ బైక్ ర్యాలీ

వరికుంటపాడు: జిల్లాలో వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని వెలిగొండ, సోమశిల జలాలతో సస్యశ్యామలం చేస్తానని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు. ఆయన సోమవారం మండలంలోని జడదేవి నుంచి తిమ్మారెడ్డిపల్లె వరకు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లె సెంటర్‌లో మాట్లాడుతూ ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలు ఎంతో వెనుకబడి ఉన్నాయి. వీటి అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకుని అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఉదయగిరిలో టీడీపీ తరఫున పోటీ చేసే వ్యక్తి ఎన్ఆర్ఐ ఓడిపోతే ఆమెరికా వెళ్లిపోతాడు. స్థానికుడు, ఈ ప్రాంత వాసి, ప్రజల గుర్తింపు పొందిన వ్యక్తి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మేకపాటిని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో అన్ని పదవులు అనుభవించి ఆరేళ్ల రాజ్యసభభ పదవి అనుభవించాడు. పార్టీకి, అధ్యక్షుడికి వెన్నుపోటు పొడిచి టీడీపీలో చేరారు. ఆయనకు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి. దైవ సాక్షిగా చెబుతున్నా తనను గెలిపిస్తే మీలో ఒకడిగా ఉంటాను. ఈ ప్రాంత అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో వచ్చాను. యువతకు ఉద్యోగావకాశాలు రావాలంటే పరిశ్రమలు రావాలి, ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. చంద్రబాబు ఓ అవకాశవాది డ్రామా ఆర్టిస్టులాంటివాడు. వైఎస్సార్‌సీపీ ఒంటరిగా పోరాడుతుంది. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అమలై ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్ను సీఎంగా చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన్ను మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గజమాలతో సన్మానించారు.

ప్రజాసంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష – మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తూ ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జగన్‌మోహన్‌రెడ్డి వంటి సీఎంను తాను ఎన్నడూ చూడలేదన్నారు. ఆయన పెట్టిన పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొంది సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అర్హులకందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీఎం ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీ పట్ల, తమపట్ల విశేష ఆదరణ చూపుతున్న మండల ప్రజానికానికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. ఈ ఆదరణ చూస్తుంటే తనకు మండలంలో 10 వేల పైచిలుకు మెజార్టీ వస్తుందని, సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా తాను విజయం సాధిస్తున్నామన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి మాదిరి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.

భారీ బైక్‌ర్యాలీ

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రోడ్‌షోలో భాగంగా జడదేవి నుంచి తిమ్మారెడ్డిపల్లె వరకు నిర్వహించిన భారీ బైక్‌ర్యాలీ పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపింది.ర్యాలీ చూపరులను ఆకట్టుకుంది.


పార్టీ కార్యాలయం ప్రారంభం

వరికుంటపాడు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మాజీ పరిశీలకుడు కొడవలూరు ధనుంజయరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలిఅహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, రింగ్‌రియాజ్, జేసీఎస్ కన్వీనర్. బి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చెంగాళమ్మకే కావ్య శఠగోపం

కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అక్రమార్జన లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ధనబలంలో ప్రభుత్వ సంపదనే కాదు.. ప్రజలను, ఆఖరి శక్తిస్వరూపిణి చెంగాళమ్మ అమ్మవారికే శఠగోపం పెట్టిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కావ్య అక్రమాలు ఉదయగిరి, కావలి నియోజకవర్గాలకే కాకుండా సూళ్లూరుపేటకు కూడా పాకాయి. మధ్య తరగతి ప్రజల ఆశలను సమాధి చేశారు. రూ.లక్షలు పెట్టి కొన్న లేఅవుట్ల ప్లాట్లలో నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతులు ఇవ్వకపోవడంతో లబోదిబోమంటున్నారు.

- దారి కోసమే వినియోగించాలంటే.. ప్లాట్లు వేసి విక్రయం
- కమర్షియల్ భూమిగా మార్చకుండానే పాట్లు
- మున్సిపాలిటీ అప్రూవల్ లేకుండానే లేఅవుట్
- కాళంగి నది పక్కనే కావడంతో ఎన్‌జీటీ అనుమతి
- తిరస్కరించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్
- లబోదిబోమంటున్న కొనుగోలుదారులు



కావలి: 'టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రజాప్రతినిధి కాకుండానే రూ.వేల కోట్ల ప్రభుత్వ సంపదను కొల్లగొట్టారు. ఇక అధికారం ఇస్తే కావలినే హోల్‌సేల్‌గా అమ్మేస్తాడు' అనే ప్రచారాలకు చీకటి కోణాలు, అక్రమ వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఉదయగిరి నియోజకవర్గంలో అక్రమ కంకర క్వారీలతో రూ.కోట్లు కొల్లగొట్టిన కావ్య కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్య తరగతి కుటుంబాలను నిలువునా ముంచిన ఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. ఎన్నికల వేళ సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీనగర్ కాలనీ పేరుతో రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ, ఆలయ భూములను కావ్య కృష్ణారెడ్డి స్వాహా చేశారనే అంశం తాజాగా తెరపైకి వచ్చింది. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో బీద రవిచంద్ర అండతో సర్వే నంబర్ 59–1 నుంచి 59–12 వరకు ఉన్న వ్యవసాయ భూముల్లో 15 ఎకరాల్లో శ్రీనగర్ కాలనీ పేరుతో లేఅవుట్ వేశారు. అయితే ఈ లేఅవుట్ కాళంగి నది పక్కనే ఉండడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి అవసరం ఉంది. అయితే కావ్య దరఖాస్తును నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తిరస్కరించింది. వ్యవసాయ భూమిని కమర్షియల్ ల్యాండ్‌గా కన్వర్షన్ చేయాల్సి ఉంది. లేఅవుట్‌కు మున్సిపాలిటీ అనుమతి కూడా తీసుకోలేదు. ఇలా ఎవరి అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేశారు. కాగా ఈ లేఅవుట్లోకి వెళ్లడానికి మార్గం లేదు. ఇందు కోసం చెంగాళమ్మ ఆలయానికి సంబంధించిన 61 సెంట్ల భూమిని విక్రయించేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ మార్కెట్ ధర తక్కువకే రూ.22 లక్షలకు కొనుగోలు చేశాడు. అయితే ఈ భూమి విక్రయ నిబంధనల ప్రకారం కేవలం దారి కోసమే వినియోగించాలని షరతు విధించినా.. సదరు కావ్య ఆ షరతులను విస్మరించి దారి పోను మిగతా స్థలంలోనూ ప్లాట్లు వేసి విక్రయించారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన కావ్య కృష్ణారెడ్డి ప్లాట్లు వేసి రూ.కోట్ల వ్యాపారం చేస్తున్నారని చెంగాళమ్మ ఆలయ సిబ్బంది, స్థానికులు మండిపడుతున్నారు. కావ్య కృష్ణారెడ్డికి ప్రభుత్వం కేటాయించిన భూమిని వెంటనే రద్దు చేసి తిరిగి ఆలయానికి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమిలో ప్లాట్లు వేసి విక్రయించిన కావ్య కృష్ణారెడ్డి కారణంగా అటు అప్పు చేసి కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలు కూడా లబోదిబోమంటున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి లేకపోవడంతో వ్యవసాయ భూమి కన్వర్షన్‌కు, లేఅవుట్‌కు అనుమతులు దక్కలేదు. ఇప్పుడు ఇళ్లు నిర్మించుకోవాలని అ నుమతులు లభించకపోవడంతో కొనుగోలుదారులు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ భూ మిని ప్రభుత్వం తిరిగి తీసుకుంటే తమ పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్నారు. సూళ్లూరుపేట చెంగాళమ్మకే శఠగోపం పెట్టిన కావ్య కృష్ణారెడ్డికి కావలి కలుగోళమ్మ గుడిని మాత్రం వదిలి పెడుతాడా అని పట్టణ వాసు లు చర్చించుకుంటున్నారు.

సమాజానికి చీడపురుగు మెట్టుకూరు

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ విజయసాయిరెడ్డి



కలిగిరిలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

కలిగిరి: నమ్మిన పార్టీకి వెన్నుపోటు పొడుస్తూ ప్యాకేజీలకు అమ్ముడుపోయిన మెట్టుకూరు చిరంజీవిరెడ్డి సమాజానికి చీడ పురుగు వంటి వాడని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి విమర్శించారు. కలిగిరిలో ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి కలిగిరమ్మ దేవాలయం వరకు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అపారమైన నమ్మకంతో చిరంజీవిరెడ్డికి రాష్ట్ర స్థాయి పదవి, అయన సతీమణికి ఎంపీపీ పదవి ఇచ్చి ప్రాధాన్యత కల్పించారన్నారు. నమ్మిన పార్టీకి ద్రోహం చేస్తూ రూ.8 కోట్ల ప్యాకేజీకి అమ్ముడుపోయి టీడీపీలో చేరారన్నారు. ప్రతి ఎన్నికల సమయంలోనూ డబ్బులకు అమ్ముడుపోయి పార్టీలు మారడం చిరంజీవిరెడ్డి చరిత్ర అన్నారు. చిరంజీవిరెడ్డి వైఎస్సార్‌సీపీలో శాశ్వతంగా స్థానం కోల్పోయారన్నారు. టీడీపీ తరఫున నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల తర్వాత ప్రజలకు కనిపించరన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి మేకపాటి కుటుంబంతోనే సాధ్యమైందన్నారు. ప్రజలు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రి రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు కాటం రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి పీహెచ్‌సీని తనిఖీ




రికార్డులు పరిశీలిస్తున్న ఖాదర్‌వలి

కలిగిరి: కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసరు ఎస్‌కే ఖాదర్‌వలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రికార్డులు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న వైద్య వివరాలు తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి.గీతారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఓటు మారితే.. జీవితాలు తారుమారు

- చంద్రబాబును నమ్మితే నష్టపోయినట్లే
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై పూల వర్షం కురిపిస్తున్న అభిమానులు

కావలి: చంద్రబాబును నమ్మితే నష్టపోతారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి.. రాబోయే ఐదేళ్లు ప్రశాంతంగా, సంతోషంగా ఉండేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చెప్పారు. కావలి పట్టణంలోని 40, 39, 37, 33, 32, 34 వార్డుల్లో సోమవారం ఎమ్మెల్యే సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు 2014లో అధికారం కోసం రైతులకు రుణమాఫీ, డ్వాక్రా రుణాలు మీ తరఫున తానే కడతానని మాట ఇచ్చి ఎన్నికయ్యారు. ఎన్నికైన తర్వాత ఏ హామీని అమలు చేయకుండా మోసం చేసిన నీచుడని మండిపడ్డారు. ఆరోజు చంద్రబాబు చేసిన నిర్వాకం వల్ల ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో అందిస్తున్న మొత్తాలు కన్నా ఎక్కువ మొత్తాలు అందిస్తానని చెబుతున్నారు. మళ్లీ హామీలతో మీ ముందుకు వస్తున్న చంద్రబాబును నమ్మవద్దన్నారు. ప్రభుత్వం వలనే మన జీవితాలు బాగుపడతాయని మన జగనన్న నిరూపించారన్నారు. కరోనా వచ్చి రెండేళ్లు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సాకులు చెప్పకుండా సంక్షేమాన్ని తంచన్‌గా అందించారన్నారు. కరోనా మహమ్మారిని నుంచి ప్రతి కుటుంబాన్ని కాపాడిన వ్యక్తి మన జగనన్న అన్నారు. కావలి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులో ప్రజలు ఎమ్మెల్యేకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. హారతులు ఇచ్చి, గుమ్మడి కాయలతో దిష్టి తీసి తిలకం దిద్దారు.

సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

వరికుంటపాడు: వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి షేక్ ఖాదరవలి పేర్కొన్నారు. అయన సోమవారం వరికుంటపాడు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వైద్యశాలలో జరుగుతున్న ఆరోగ్య పథకాల అమలు తీరును పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అడల్ట్‌కు బీసీజీ వ్యాక్సిన్ మరియు టీబీ రోగులకు అందుతున్న సేవలపై సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కరిష్మా, ఆయేషా, సీహెచ్ఓ రాజశేఖరరాజు, పీహెచ్ఎన్ సుశీలమ్మ, టీబీ నివారణ సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజరు ఎస్.మురళీ, ట్రీట్‌మెంట్ ఆర్గనైజర్ భోగ్యం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న విజయసాయిరెడ్డి

సీతారామపురం: సీతారామపురం మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు ఆధ్వర్యంలో సీతారామపురంలోని టీడీపీ నాయకులు పిడతల ఆనంద ప్రసాద్, మాజీ ఎంపీటీసీ నేలటూరి అబ్రహం, జనసేన నేత ఆదినారాయణరావు సోమవారం దుత్తలూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు తామంతా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

క్లుప్తంగా

వైభవంగా గరుడసేవ



గరుడ వాహనంపై విహరిస్తున్న కోదండరాముడు

చేజర్ల: సీతారాముల తిరునాళ్ల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి చేజర్ల మండలం మడపల్లి గ్రామంలో ఉన్న సీతా సమేత కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముడి ఉత్సవ మూర్తిని ప్రత్యేక వాహనంలో గరుడవాహనం పై కొలువుదీర్చి విశేషంగా అలకరించారు. తదుపరి జరిగిన గ్రామోత్సవంలో భక్తులు కోదండరాముడిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆత్మకూరు బరిలో 13 మంది

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.మధులత తెలిపారు. సోమవారం ఆత్మకూరులో ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్క్రూటీనీ, నామినేషన్ల ఉపసంహరణ తదితర ప్రక్రియ అనంతరం 13 మంది బరిలో నిలిచారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నుంచి మేకపాటి విక్రమ్‌రెడ్డి, టీడీపీ నుంచి ఆనం రామనారాయణరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా ధనిరెడ్డి రామనారాయణరెడ్డి, నాగెళ్ల వెంకట భానుప్రకాష్, గంగినేని శ్రీనివాసులు, రామశెట్టి వెంకటేశ్వర్లు, ఐయూఎం నుంచి సయ్యద్ షకూర్, జాతీయ జనసేన పార్టీ నుంచి నాగసాయి రామనారాయణరెడ్డి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి బొడ్డు రాజేశ్వరి, విశ్వజన పార్టీ నుంచి బి.వెంకటేష్, బీఎస్పీ నుంచి టి.కృష్ణ, యుగ తులసి పార్టీ నుంచి ఎస్.కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి చేవూరు శ్రీధర్‌రెడ్డి పోటీలో నిలుస్తున్నట్లు తెలిపారు.

నేడు బ్రాహ్మణపల్లిలో బహుజన ఆత్మీయ సమ్మేళనం

మర్రిపాడు: ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఉన్న మేకపాటి నివాసంలో మంగళవారం ఉదయం 10 గంటలకు బహుజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు కోనసముద్రం నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. డీసీ పల్లి, ఖాన్‌సాహెబ్‌పేట, రామానాయుడుపల్లి, ఎస్సీకాలనీ, రాంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు

ఆత్మకూరు: రాజ్యాంగం ప్రకారం దేశంలో కొనసాగుతున్న రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకంకాదని, ఆయా వర్గాలు పూర్తి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రిజర్వేషన్లు కొనసాగాలని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరులో సోమవారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇలా పార్టీపై బురదజల్లడం సరికాదన్నారు. రిజర్వేషన్లు కొనసాగాలని తమ పార్టీ కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కాలం బుజ్జిరెడ్డి, కె.సుధాకర్, నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

వరికుంటపాడు: వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి షేక్ ఖాదరవలి పేర్కొన్నారు. ఆయన సోమవారం వరికుంటపాడు పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వైద్యశాలలో జరుగుతున్న ఆరోగ్య పథకాల అమలు తీరును పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అడల్ట్‌కు బీసీజీ వ్యాక్సిన్ మరియు టీబీ రోగులకు అందుతున్న సేవలపై సిబ్బందికి సూచనలిచ్చారు.

టీడీపీ రాజకీయాలను ప్రజలు నమ్మరు

- వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సోమశిల: రాష్ట్ర ప్రజలు టీడీపీ చేస్తున్న కల్తీ రాజకీయాలను నమ్మే పరిస్థితుల్లో లేరని, ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ ఏకమై వస్తున్నాయని, మే 13న జరిగే ఎన్నికల్లో ఈ మూడు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనంతసాగరం మండలం ఆమనిచిరువెళ్ల, వెంగంపల్లి, కొత్తూరు, ఇనగలూరు, దేవరాయపల్లి బిట్-1, చాపురాళ్లపల్లి, గోగులపల్లి, బి.వడ్డిపాళెం, బి.అగ్రహారం, బొమ్మవరం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గతంలో ప్రజాప్రతినిధిగా వ్యవహరించి నియోజకవర్గాన్ని మరచిపోయిన వ్యక్తి ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు రావడంతో మళ్లీ ప్రజల ముందుకువచ్చి ఓట్లడుగుతున్నారని అన్నారు. నియోజకవర్గ రైతాంగం కోసం ఐఏబీ సమావేశంలో కనీసం సాగునీరు విడుదల చేయాలని కూడా అడగలేదన్న విషయం తెలుసా అని ప్రశ్నించారు. ఐఏబీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రిని తాను స్వయంగా కలిసి 6 టీఎంసీల నీరు ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం కోసం విడుదల చేయాలని కోరి మంజూరు చేయించామని తెలిపారు. తద్వారా రైతుల పంటలకు సాగునీరు అందిమంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. ఇలా అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

అనంతసాగరం మండలంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో ఇస్కపల్లి సర్పంచ్ పార్లపల్లి రవికుమార్‌రెడ్డి, పాల వరలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ నాయకుడు మార్రిళ్ల శ్రీనివాసులు 15 కుటుంబాలతో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, నాయకుడు ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, రాపూరు సుందరరామిరెడ్డి, సద్దా రవీంద్రారెడ్డి, బట్రెడి జనార్దన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారావు, సానా నారాయణరెడ్డి, వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, రమణయ్య, మధు, అనంతసాగరం సర్పంచ్ శోభ, మంగుపల్లి మాజీ సర్పంచ్ పద్మజ, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



మహిమలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మణిమంజరి తదితరులు

ఆత్మకూరురూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డికి, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వి.విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి సతీమణి మణిమంజరి ప్రజలను కోరారు. ఆత్మకూరు మండలంలోని మహిమలూరు పంచాయతీ పరిధిలో సోమవారం ఆమె ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మహిమలూరు పంచాయతీలో తొలి నుంచి దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డికి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ప్రజల్లో ప్రత్యేక ఆదరణ ఉందని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విక్రమ్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు ఉద్దాల పెంచలరావు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చింతలపల్లి కవితమ్మ, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు తోకల తిరుపతమ్మ, కొండా స్వరూపరాణి, నాయకులు రహమత్, మస్తానయ్య, నిజమాల నరసింహులు, హజరత్తయ్య, పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతా



వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని చెబుతున్న వైస్ ఎంపీపీ రమణమ్మ

- మర్రిపాడు వైస్ ఎంపీపీ చప్పిడి రమణమ్మ

మర్రిపాడు: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆదివారం జరిగిన టీడీపీ ప్రచార కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు చప్పిడి రమణమ్మను తెలుగుదేశం పార్టీలో చేరాలంటూ ప్రలోభాలకు గురిచేసి ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రచార రథంపైనే టీడీపీ కండువా వేశారు. అది జరిగిన 12 గంటలు గడవక ముందే సోమవారం ఆమె బ్రాహ్మణపల్లిలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో తాను వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీల ప్రలోభాలకు తొలొగ్గేది లేదని, తాను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వెంటే నడుస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ముతుకుందు లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించండి



చేజర్ల: బొగ్గలవారికండ్రికలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



సంగం: ఎన్నికల ప్రచారంలో కంటాబత్తిన రఘునాథరెడ్డి తదితరులు



సంగం: దాసరిపాళెంలో..

చేజర్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం సంయుక్త కార్యదర్శి కాకుమూరు వెంకటరెడ్డి కోరారు. ఆయన సోమవారం చేజర్ల మండలంలోని బొగ్గలవారికండ్రిక, చీర్లవారికండ్రిక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సూర్య, శ్రీను, పవన్, వెంగళరెడ్డి, ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.

తిరుమనతిప్ప, బీసీ కాలనీల్లో..

సంగం: స్థానిక తిరుమనతిప్ప, బీసీ కాలనీల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ సంగం మండల మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంగం మండలంలోని ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని, ఆయనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

దాసరిపాళెంలో..

సంగం మండలంలోని దాసరిపాళెంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తుంగా ఇందూధర్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తుంగా కార్తీక్‌రెడ్డి, బాలానాయుడు, కోటారెడ్డి, మురళీ, డేగా కృష్ణయ్య, గంటా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి ఢోకా లేదు

అనుమసముద్రంపేట: ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి ఎలాంటి ఢోకా లేదని, పార్టీ క్యాడర్ అంతా మెజారిటీపైనే దృష్టి సారిస్తోందని ఆ పార్టీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన సోమవారం ఏఎస్‌పేటలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజలందరూ హర్షిస్తున్నారని తెలిపారు. గతంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఏఎస్‌పేట మండలంలోని చెరువులకు సాగునీటిని తెచ్చి రైతులకు ఎంతో మేలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కూడా మండలంలోని గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించారని తెలిపారు. గ్రామాల్లో సిమెంటు రోడ్లు, సైడు కాలువలు నిర్మించడంతోపాటు అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఇంటి స్థలంపై వివాదం



గాయపడిన మస్తాన్‌వలి

అనుమసముద్రంపేట: ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఇంటి స్థలం విషయంలో చెలరేగిన వివాదం ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఎస్సై ప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఏఎస్‌పేట మండలం గుడిపాడులో షేక్ ఖాజామస్తాన్‌కి మస్తాన్‌వలి, ఖాజామస్తాన్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి స్థలం విషయంలో సోమవారం వీరిద్దరి మధ్య గొడవ జరగడంతో అన్న ఖాజామస్తాన్ తమ్ముడు మస్తాన్‌వలిపై దాడి చేసి తలపై గాయపరిచాడు. మస్తాన్‌వలి స్థానిక ఎస్సై ప్రసాద్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ పాలనకు మళ్లీ ఓటేద్దాం



ఆత్మకూరు ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



మర్రిపాడు: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా అందించిన సంక్షేమ పాలనకు మళ్లీ ఓటేసి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో సోమవారం వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, నాయకులు యానాదిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, బ్రహ్మనాయుడు, భాస్కర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కిషోర్‌రెడ్డి, జమీర్, పూసల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

మర్రిపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మర్రిపాడు మండలం కంపసముద్రం పంచాయతీ పరిధిలో సోమవారం వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రా నారాయణస్వామి, పొంగూరు సుధాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ సొమ్ము బ్యాంక్ ఖాతాల్లో జమ



అల్లూరు: మే నెల పింఛన్ పంపిణీపై సచివాలయ సిబ్బందితో ఎంపీడీఓ జ్యోతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి నేపథ్యంలో మండలంలోని 75 శాతం పింఛన్‌దారులకు వాళ్ల ఆధార్ లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లలో వారి పింఛన్ నగదు జమ చేయడం జరుగుతుందని, దివ్యాంగులకు, బెడ్‌రెస్ట్‌లోని వాళ్లకు, బ్యాంక్ అకౌంట్ లేని వారికి సచివాలయ సిబ్బంది వారి ఇంటి వద్దకే వెళ్లి నగదును పంపిణీ చేస్తారన్నారు.

కలిగిరి పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఖాదర్‌వలి

కలిగిరి: కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసరు ఎస్కే ఖాదర్‌వలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రికార్డులు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న వైద్య వివరాలు తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి.గీతారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.